E69 NEWS
# తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు

SEP 1

## తెలుసుకుందాం !
**సెప్టెంబర్ 01 : చరిత్రలో ఈరోజు**

- 1939: రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం
- 1950: తెలుగు సినీ దర్శకుడు టి.కృష్ణ జననం
- 1956: లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్థాపన
- 1990: తెలుగు కవి పుట్టపర్తి నారాయణాచార్యులు మరణం
- 1995: ఏపీ 19వ సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం

సోమవారం తెలుగు గళం సెప్టెంబర్ 01 తెలంగాణ - ఆంధ్రప్రదేశ్

## నిరసనలకు దిగివచ్చిన ఇండోనేషియా ప్రభుత్వం



జకార్తా : ఎంపిల అలవెన్సుల పెంపుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున చెలరేగిన నిరసనలకు ఇండోనేషియా ప్రభుత్వం దిగివచ్చింది. పార్లమెంటేరియన్లకు అలవెన్సులు, అధికారాలను రద్దు చేయడానికి అంగీకరించినట్లు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆదివారం తెలిపారు. అధ్యక్ష భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ సభ్యుల అలవెన్సు పెంపు, విదేశీ పని పర్యటనలపై తాత్కాలిక నిషేధం వంటి పలు అంశాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం, వ్యక్తుల నివాసాలను, ఆర్థిక కేంద్రాలను దోచుకోవడం వంటి వాటిపై కఠినచర్యలు తీసుకోవాలని సైన్యం, పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు. కొన్ని చర్యలు "దేశద్రోహం", "ఉగ్రవాదం"లను సూచిస్తున్నాయని అన్నారు.

మిగతాది 3వ పేజీలో

## ప్రపంచ నేతల రాకతో బీజింగ్ బిజీ బిజీ
### ఎస్‌సిఓ సదస్సు, సైనిక పెరేడ్‌కు సర్వం సిద్ధం



తైపీ : ప్రపంచ దేశాలకు చెందిన సుమారు పాతిక మంది నేతలకు బీజింగ్ ఆతిథ్యం ఇవ్వబోతోంది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) వార్షిక సదస్సు. రెండో ప్రపంచ యుద్ధం ముగింపు 80వ వార్షికోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున నిర్వహించే సైనిక పెరేడ్. ఈ కార్యక్రమాలలో భాగస్వాములయ్యేందుకు రష్యా, ఉత్తర కొరియా నేతలతో పాటు ఆగ్నేయాసియా, మధ్య ఆసియా ప్రాంతాలలోని పలు దేశాల అధినేతలు కూడా బీజింగ్‌కు తరలి వస్తున్నారు. ఆది, సోమ వారాలలో జరిగే ఎస్‌సిఓ సదస్సుకు హాజరయ్యేందుకు పలువురు నేతలు ఇప్పటికే బీజింగ్‌కు ఆగ్నేయంగా ఉన్న తియంజిన్‌కు చేరుకున్నారు. ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటానియో గుటెరస్, ఈజిప్ట్ ప్రధాని ముస్తఫాలతో సహా వచ్చిన ప్రపంచ నేతలకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సాదరంగా స్వాగతం పలికారు.

మిగతాది 3వ పేజీలో

## 7,000కు పైగా పెండింగ్‌లో ఉన్న అవినీతి కేసులు : సివిసి



న్యూఢిల్లీ : సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) దర్యాప్తు చేసిన 7,072 అవినీతి కేసులు వివిధ కోర్టులలో విచారణ పెండింగ్‌లో ఉన్నాయని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సివిసి) తెలిపింది. వాటిలో 379 కేసులు 20 ఏళ్లకు పైగా విచారణలో ఉన్నాయని ఆదివారం విడుదలైన తాజా వార్షిక నివేదిక పేర్కొంది. 2024, డిసెంబర్ 31 నాటికి మొత్తం కేసుల్లో 1,506 కేసులు మూడేళ్ల లోపు, 791 కేసులు మూడేళ్ల నుండి ఐదేళ్ల వరకు, 2,115 కేసులు ఐదేళ్ల నుండి 10 ఏళ్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. అవినీతి నిరోధక సంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం.. మొత్తం 2,281 కేసులు 10ఏళ్లకు పైగా మరియు 20 ఏళ్లకు పైగా విచారణలో ఉన్నాయని, 379 కేసులు 20 ఏళ్లకు పైగా విచారణలో ఉన్నాయని తెలిపింది.

మిగతాది 3వ పేజీలో

## అల్పపీడనం -ఎపిలో వానలు పడే అవకాశం



అమరావతి : వాయవ్య బంగాళాఖాతంలో రానున్న మంగళవారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్, ఒడిశా తీరాలకు సమీపంలో వాయువ్య బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి సగటున 1.5 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. ఈ ఆవర్తనం ప్రభావంతోనే అల్పపీడనం ఏర్పడనుందని, దీని ఫలితంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని, తీర ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంతాల వారు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

## నిరసనలకు దిగివచ్చిన ఇండోనేషియా ప్రభుత్వం




జెరూసలెం : తమ మిలటరీ చీఫ్ మహమ్మద్ సిన్వర్ ఇజ్రాయిల్ దాడిలో మరణించినట్లు హమాస్ ఆదివారం ధృవీకరించింది. వైమానిక దాడిలో హమాస్ చీఫ్ మరణించినట్లు ఇజ్రాయిల్ ప్రకటించిన మూడు నెలల తర్వాత ఈ ప్రకటన వెలువడింది. "అమరవీరుల సైనిక కౌన్సిల్"గా అభివర్ణిస్తూ .. శనివారం హమాస్ విడుదల చేసిన పలువురు రాజకీయ, సైనిక నేతల మృతుల ఫొటోల్లో మహమ్మద్ సిన్వర్ ఫొటో కూడా ఉంది. 2023 అక్టోబర్ 7 ఇజ్రాయిల్‌పై దాడికి సూత్రధారిగా పేర్కొంటున్న యాహ్యా సిన్వర్ సోదరుడే మహమ్మద్ సిన్వర్. కమాండర్ మొహమ్మద్ దీఫ్ మృతి తర్వాత సిన్వర్ అల్ -కస్సామ్ బ్రిగేడ్స్ సైనిక మండలికి నేతృత్వం వహించినట్లు సమాచారం. ఈ ఏడాది జూన్‌లో సెంట్రల్ గాజాలోని ఖాన్ యూనిస్‌లోని యూరోపియన్ ఆస్పత్రి కింద వున్న సొరంగంలో మహమ్మద్ సిన్వర్ మృతదేహాన్ని గుర్తించినట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. మే 13న అతనిని హతమార్చినట్లు సైన్యం తెలిపింది. ఇజ్రాయిల్ దాడుల్లో ఇప్పటివరకు సుమారు 63,371మంది పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

## ఆగస్టు నెలలో వాయువ్య భారత్‌లో 265 మి.మీ వర్షపాతం.. 2001 తర్వాత ఇదే అధికం



న్యూఢిల్లీ : వాయువ్య భారతదేశంలో ఆగస్టులో 265 మి.మీ వర్షపాతం నమోదైంది. 2001 తర్వాత ఈ నెలలో ఇదే అత్యధికమని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. 1901 తర్వాత 13వ అత్యధిక వర్షపాతమని పేర్కొంది. వర్షాకాలంలో మూడు నెలల్లో ఇప్పటివరకు ఈ ప్రాంతంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది.

జూన్ నెలలో 111మి.మీ వర్షపాతం, 42శాతం కంటే అధికమని, జులై నెలలో 237.4మి.మీ .. సాధారణం కంటే 13శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు ఐఎండి వెల్లడించింది. ఆగస్టులో సాధారణ వర్షపాతం 197.1మి.మీ కన్నా అధికంగా 265 మి.మీ వర్షపాతం నమోదైందని, ఇది 34.5శాతం అధికమని తెలిపింది. జూన్ 1 నుండి ఆగస్టు 31 మధ్య వాయువ్య భారత్‌లో మొత్తం 614.2మి.మీ వర్షపాతం నమోదవగా, ఇది సాధారణం 484.9మి.మీ కన్నా సుమారు 27శాతం అధికం. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగానే అధిక వర్షాలు కురిసినట్లు తెలిపింది.

## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ భేటీ..



చైనా : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. రెండు రోజులు పర్యటనలో భాగంగా తియాన్‌జిన్ చేరుకున్న మోడీ.. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నారు. దీనికి ముందే అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంపొంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కాగా, 2018 తర్వాత ప్రధాని మోడీ చైనాలో పర్యటించడం ఇదే మొదటిసారి. భారత్, చైనా, రష్యా సహా 26 దేశాల అగ్రనేతలు పాల్గొనే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సు తియాన్‌జిన్ నగరంలో జరుగనుంది. ఆది, సోమవారాల్లో జరుగనున్న ఈ సమావేశాలకు ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు హాజరవుతున్నారు. ఇటీవల ట్రంప్ వివిధ దేశాలపై విధించిన సుంకాలతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అశాంతి నేపథ్యంలో ఈ ఎస్‌సీవో సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఓట్ల చోరీ వెనుక ఆ ముగ్గురు..

- బీహార్ ర్యాలీలో రాహుల్ గాంధీ
- ర్యాలీలో పాల్గొన్నఅఖిలేశ్ యాదవ్



ఆరా: బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, కేంద్ర ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఆరోపించారు. బీహార్‌లో ఓటర్ అధికార్ యాత్రలో భాగంగా శనివారం ఆరాలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి రాహుల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. బీహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిపిన దాడిగా విమర్శించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా బీహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందన్నారు. ఓటు అనేది దళితులు, మైనారిటీలు, మహిళలకు ఒక హక్కు అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం ఓటు హక్కును హామీని ఇస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుని ప్రజల ఓటు హక్కును తొలగించడం ద్వారా బిజెపి రాజ్యాంగంపై దాడి చేస్తోందని విమర్శించారు.

మిగతాది 3వ పేజీలో

## బ్రిక్స్ దేశాలపై అమెరికా టారిఫ్‌లను ఖండించిన రష్యా, చైనాలు



తియాన్‌జిన్ : బ్రిక్స్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లను రష్యా, చైనాలు తీవ్రంగా ఖండించాయి. బ్రిక్స్ సభ్య దేశాలు మరియు ప్రపంచం మొత్తం మీద సామాజిక ఆర్థిక అభివృద్ధిని అడ్డుకునే వివక్షతతో కూడిన ఆంక్షలకు వ్యతిరేకంగా రష్యా మరియు చైనాలు ఉమ్మడి వైఖరిని తీసుకుంటాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. షాంఘై కోఆపరేషన్ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ టియాంజిన్ చేరుకున్న సంగతి తెలిసిందే. చైనా మీడియా జిన్హువా మీడియాకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం అదనపు వనరులను సమీకరించడంపై రష్యా, చైనా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని మరియు ప్రపంచ సవాళ్లను ఎదుర్కొవడంలో బ్రిక్స్ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ఐక్యంగా ఉన్నాయని అన్నారు. బిక్స్ దేశాలపై ట్రంప్ పదిశాతం సుంకాలను విధించిన నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఇజ్రాయిల్ దాడిలో హౌతీ యెమెన్ ప్రధాని మృతి..



సనా : ఇజ్రాయిల్ దళాల దాడిలో యెమెన్ హౌతీ ప్రధాన మంత్రి అహ్మద్ అల్ రహానీ మృతి చెందారు. రాజదాని సనాలో ప్రధానితో పాటు మంత్రులు ప్రభుత్వ కార్యకలాపాలను సమిక్షిస్తున్న సమయంలో ఇజ్రాయిల్ వైమానిక దాడి చేసిందని, దీనిలో అహ్మద్ అల్ రహానీతో పాటు పలువురు మంత్రులు మృతి చెందారని హౌతీ సుప్రిం పొలిటికల్ అధిపతి అల్ మషత్ శనివారం ప్రకటించారు.. యెమెన్‌లో హౌతీల నియంత్రనలోని ప్రభుత్వానికి అహ్మద్ అల్ రహానీ 2024 నుండి ప్రధానిగా పని చేస్తున్నారు.. పాలస్తీనాకు మద్దతుగా హౌతీలు పోరాడుతున్నారు. ఇజ్రాయిల్‌ను నియంత్రించడానికి ఎర్ర సముద్రంలో ఆ దేశానికి సంభందించిన నౌకలపై దాడులు చేస్తుంది. ఈ దాడులు ఇజ్రాయిల్‌ను ఆర్థికంగా దెబ్బతీస్తుంది. దీంతో హౌతీల నియంత్రనలోని ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ కేంద్రాలు, ఓడ రేవులపై ఫైటర్ జెట్ విమానాలతో ఇజ్రాయిల్ దాడులు చేస్తుంది. అయితే గాజాపై దాడులు ఆగేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని హౌతీలు ప్రకటించారు.

## విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే తిరిగి ఢిల్లీకి..!




న్యూఢిల్లీ : ఇండోర్‌కు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఢిల్లీకి తిరిగి వచ్చింది. విమానపు కుడి ఇంజిన్‌లో అగ్నిప్రమాద సూచన అందుకున్న దరిమిలా పైలట్ విమానాన్ని ఢిల్లీకి మళ్లించినట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. ఢిల్లికి తిరిగి వచ్చిన విమానాన్ని తనిఖీల కోసం నిలిపివేశామని, ప్రయాణికులను ఇండోర్‌కు ప్రత్యామ్నాయ విమానంలో తరలించామని ఎయిర్ ఇండియా అధికారులు తెలిపారు. 'ఆగస్టు 31న ఢిల్లీ నుండి ఇండోర్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఢిల్లీకి తిరిగి వచ్చింది. కాక్‌పిట్ సిబ్బందికి ఇంజిన్‌లో మంటలు వస్తున్నట్లు సూచన అందింది. ప్రామాణిక విధానాన్ని అనుసరించి.. కాక్‌పిట్ సిబ్బంది ఇంజిన్‌ను ఆపివేయాలని నిర్ణయించుకుని, ఢిల్లీకి తిరిగి వచ్చారు. ఢిల్లీలో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానాన్ని తనిఖీల కోసం నిలిపివేశారు. ప్రయాణికులను ప్రత్యామ్నాయ విమానంలోకి తరలిస్తున్నారు. 'ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాం. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే మా ప్రధాన ప్రాధాన్యత' అని ఎయిర్‌లైన్ ప్రతినిధి తెలిపారు.

## రెండో రోజూ వేడెక్కిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



తెలంగాణ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజూ వేడెక్కాయి. బీసీ రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. గతంలో రిజర్వేషన్ల బిల్లును గవర్నర్, రాష్ట్రపతికి పంపితే పెండింగ్‌లో పడిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రజల్లో అపోహలు సృష్టిస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి ఉంటే జంతర్ మంతర్ వద్ద ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందని, కానీ బీఆర్ఎస్ వెనక్కి తగ్గిందని విమర్శించారు. బీఆర్ఎస్ సభ్యులు చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ "కల్వకుంట్ల కాదు, కలవకుండా చేసే కుటుంబం" అని రేవంత్ ఎద్దేవా చేశారు. సభలో ఒకరిపై ఒకరు అవమానాలు చేసుకోవడం వల్ల ప్రజల ముందు చులకన అవుతారని ఆయన హెచ్చరించారు.



# పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్త దాన శిబిరం



**తెలుగు గళం న్యూస్,పరకాల, ఆగస్టు 31.**

హన్మకొండ జిల్లా. పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆలోచన మేరకు రక్త దాన శిబిరం పరకాల సివిల్ హాస్పిటల్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ వారి పర్యవేక్షణలో 01-09-2025 సోమవారం రోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నాం.మీరు ఇచ్చే రక్త దానం మరోకరి ప్రాణం కాపాడుతుందని కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు.పరకాల నియోజకవర్గ యువకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ రక్త దాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.స్థలం:- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమయం:- ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు.

# గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు... అన్నదానాల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి



**తల్లాడ గళం న్యూస్**

ఖమ్మం : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ అలముకుంది. గణనాథుని నామస్మరణతో వీధులు మార్మోగి, మండపాల వద్ద భక్తుల సందోహం ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండల కేంద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రభాత్ నగర్%-%1, సాయి ప్రభాత్ నగర్%-%2, కే బీ ఆర్ నగర్, పెద్ద తండా, సింహాద్రి నగర్, ఆర్ ఎన్ నగర్, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్ ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి, భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. మండపాల నిర్వాహకులు ముఖ్య అతిథిగా విచ్చేసిన దయాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గణపతి మండపాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ ...

- పూజారి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేత.
- మండలం సుభిక్షంగా ఉండాలని గణేశుని వేడుకున్న గుడిపల్లి ...



**తల్లాడ ఆగస్ట్ 31, లి గళం న్యూస్**

తల్లాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణేశుని నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్థానికంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు గుడిపల్లి నారాయణ దర్శించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి మండల ప్రజలు అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో,ఆ గణనాధుని కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని,ప్రజలంతా యోగక్షేమాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడి నిమజ్జనం రోజు తగు జాగ్రత్తలు పాటించాల్సిందిగా సూచించారు.మరేమైనా అవసరం ఏర్పడితే నాకు గాని,మా క్లబ్ దృష్టికి గాని తెలియజేయాల్సిందిగా ఆయన గణేష్ ఉత్సవ కమిటీని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు,ప్రజా కలం పాత్రికేయులు,యువ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రోబో,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఆటో అదుపు తప్పి డ్రైవర్ మృతి రాంపురం గ్రామంలో విషాదం

**మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్**



మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం మాదిరిపురం గ్రామ సమీపంలో ఖమ్మం-వరంగల్ 365 జాతీయ రహదారి ప్రక్కన శనివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన చిర్ర నరేష్ (28) తన అత్తవారి ఊరు అయిన ఖమ్మం జిల్లా సుబ్లేడ్ గ్రామానికి తన అప్పి ఆటోలో ఒంటరిగా వెలుతున్నాడు. ఈ క్రమంలో ఆటో అదుపు తప్పి రోడ్డు కిందకు వెళ్లి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన నరేష్ అక్కడి అక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె, (19 రోజులు) కుమారుడు (18 నెలలు) కలిగి ఉన్నారు. నరేష్ కొంత కాలంగా హైదరాబాద్లో ఉంటు కుటుంబాన్ని పోషించుకున్నాడు. ఇటీవల స్వగ్రామానికి వచ్చాడు. నరేష్ మృతితో అటు అత్తగారి ఊరి సుబ్లేడు. స్వగ్రామం రాంపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గణేష్ ప్రసాద వితరణలో పాల్గొన్న బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్






**తెలుగు గళం న్యూస్**

హైదరాబాద్, 31 ఆగస్టు 2025:
వినాయక చవితి నిమిత్తం ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల లో భాగంగా భక్తులకు విరివిగా ప్రసాదం (లడ్డు, పులిహోర, అన్నదానం) వంపిణీ చేశారు.ప్రసాద వితరణ కార్యక్రమంలో స్థానిక యువజన సంఘాలు, వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు, గణేష్ మండపాల వద్ద శ్రద్ధాభక్తులతో కూడిన వాతావరణం నెలకొంది. సాంస్కృతిక కార్యక్రమాలు, భజన బృందాల గానంతో ప్రసాద వితరణ ప్రత్యేక ఆకర్షణగా మారింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాధుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ %-% నగేష్ ముదిరాజ్ "ప్రతి భక్తుడు ఆనందంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో భాగస్వామ్యం కావాలని మా ఆకాంక్ష" అని తెలిపారు.

# పచ్చని జనగామ కోసం ప్రతి యువకుడు ఒక చెట్టు నాటాలి-అజయ్ కుమార్

**గోగ్రీన్ జనగామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మామిడి చెట్ల నాటకం**

**తెలుగు గళం న్యూస్ జనగామ,ఆగస్టు 31**



జనగామ పట్టణంలో పచ్చదనం పెంపొందించడానికి ఈరోజు మామిడి చెట్లను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి చింతకింది అజయ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..“జనగామ జిల్లా పచ్చదనంతో నిండిపోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వామ్యం కావాలి.ముఖ్యంగా యువత ముందడుగు వేస్తే భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం లభిస్తుంది”అని చెప్పారు.అలాగే చెట్లు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు.పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా ఆరోగ్యకరమైన సమాజం కోసం పచ్చదనం ఎంతో అవసరమని అజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గోగ్రీన్జనగామ ఫౌండేషన్ సభ్యులు,స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాదుల ఎత్తిపోతల పథకం ఉమ్మడి వరంగల్ జిల్లాకు వరప్రదాయం

**తెలుగు గళం న్యూస్ జనగామ**



ఉమ్మడి వరంగల్ జిల్లాకు దేవాదుల ఎత్తిపోతల పథకం వరప్రదాయినిగా నిలుస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ..ఆయన ప్రాజెక్ట్ ద్వారా సుమారు ఆరు లక్షల ఎకరాలకు సాగు నీరు అందే అవకాశం ఉందని పేర్కొన్నారు.దేవాదుల ఫేజ్-3 ప్యాకేజీ-6 పనుల కోసం ?1,015 కోట్లు కేటాయిన్సూ క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రివర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కడియం శ్రీహరి మాట్లాడుతూ..ప్యాకేజీ-6 పనుల ద్వారా స్టేషన్ ఘనపూర్,పాలకుర్తి,వర్ధన్నపేట,తుంగతుర్తి నియోజకవర్గాలలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని చెప్పారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టు పూర్తి కాలేదని,ఆ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపై మాత్రమే దృష్టి పెట్టిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాతే దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత లభించిందని,ఇంకో 2-3 వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్టు పూర్తవుతుందని వివరించారు.అలాగే టెండర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తగా వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అవసరమైన బడ్జెట్ పెంచి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.దీని ఫలితంగా ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభమవనున్నాయని పేర్కొన్నారు.చివరగా,ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డికి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు”అని కడియం శ్రీహరి అన్నారు.

# సినీ నిర్మాత అల్లు అరవింద్ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్**



సినీ నిర్మాత అల్లు అరవింద్ తల్లి,దివంగత నటుడు అల్లు రామలింగయ్య సహధర్మచారిణి కనకరత్నమ్మ మరణించిన వార్త తెలిసి,మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు హైదరాబాద్లోని అల్లు కుటుంబ నివాసానికి వెళ్లి నివాళు లర్పించారు.కనకరత్నమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎర్రబెల్లి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయానికి ఇడ్లీ పాత్ర అందజేత

**తెలుగు గళం న్యూస్ అయినవోలు,ఆగస్టు 31**




హన్మకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం (బ్రేక్ఫాస్ట్) అందించే సమయంలో ఇడ్లీ పాత్ర కొరత సమస్య తలెత్తింది.ఈ విషయాన్ని పాఠశాల సిబ్బంది స్థానిక ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ కి తెలియజేయగా,ఆయన వెంటనే స్పందించి కొత్త ఇడ్లీ పాత్రను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్నేని వెంకటేశ్వరరావు కూడా పాల్గొన్నారు.పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత చేతుల మీదుగా ఇడ్లీ పాత్రను అందజేయడం జరిగింది.విద్యార్థుల అవసరాన్ని గుర్తించి సానుకూల దృక్పథంతో సహాయం చేసిన మహేందర్ గౌడ్ కి,వెంకటేశ్వరరావుకి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలుపుతూ..భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యున్నతికి సహకారం అందించాలని కోరింది.

# ఐనవోలు మండల సిపిఎం కార్యదర్శిగా కాడబోయిన లింగయ్య ఏకగ్రీవ ఎన్నిక

**తెలుగు గళం న్యూస్ అయినవోలు,ఆగస్టు 31**




హన్మకొండ జిల్లా అయినవోలు మండలంలో జరిగిన సిపిఎం మండల విస్తృత సమావేశంలో కాడబోయిన లింగయ్యను తిరిగి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శనివారం వెంకటాపురంలో జరిగిన ఈ సమావేశానికి కే.నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.మండల కమిటీ సభ్యులుగా కే.నారాయణరెడ్డి,మడిగ నాగరాజు,దీకొండ ఉప్పలయ్య,రామ్కుమార్,మహేందర్,జక్కుల గోపి,దర్శనాల సంపత్లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ రైతులు,ఉపాధి కార్మికులు,వృత్తిదారులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,కానీ పాలకవర్గాలు వాటి పరిష్కారంలో విఫలమయ్యాయని అన్నారు.అద్దె భవనంలోనే నడుస్తున్న పోలీస్ స్టేషన్కి శాశ్వత భవనం కట్టాలని,ఇప్పటికే కేటాయించిన భూములపై తక్షణం ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే గర్నెపెల్లి,వెంకటపురం గ్రామాలను అయినవోలు పోలీస్ స్టేషన్ పరిధిలో కలపాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామీణ ఉపాధి కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని,రైతులకు యూరియా ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మండల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు కృషి చేయాలని,సిపిఎం పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో దీకొండ ఉప్పలయ్య, గబ్బెట రామ్కుమార్,మడిగే నాగరాజు,కొంకాల నారాయణరెడ్డి,గుండెకారి మహేందర్,జక్కుల మౌనిక,పోచమ్మ,కవిత,మణెమ్మ,బూర సుధాకర్ గౌడ్,యాకయ్య,వరికాల్ గోపాల్,జక్కుల నరసయ్య,రాయపురం కొమురయ్య,ఆమనగంటి మైరాం,లెంకల నరసయ్య,సరోజన,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.






# రామాలయం లో మహాఅన్నదానం



**మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్**

మరిపెడ మండల కేంద్రంలోని రామాలయం లో ఘనంగా మహా అన్నదానం నిర్వహించారు. మచ్చ సోమయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఐనా మచ్చ వెంకట నరసయ్య, మచ్చ శ్రీనివాసరావు పద్మావతి దంపతులు, వారి కుమారుడు హర్షవర్ధన్,వైష్ణవి దంపతులు, మచ్చ శంకర్,మచ్చ నాగేశ్వరరావు,రామాలయం లో ఏర్పాటు చేసిన వినాయకు నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లు పాల్గొని 5 వ రోజు మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు,అనంతరం వారు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విగ్నేశ్వరుడు ఆశీస్సులు ఎప్పటికీ ప్రజలకు ఉండాలని అన్నారు.గణేష్ ఉత్సవ సందర్భంగా పేదవాడి కడుపు నింపే ప్రయత్నం చేయడానికి ఈ మహా అన్నదాన కార్యక్రమం చేపట్టమని అన్నారు. ప్రతి ఒక్కరి ఆశీస్సులు ఎప్పటికీ మాపై చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సేవా కార్యక్రమాలు నిరంతరం చేపట్టడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటమనీ తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పువ్వాడ నర్సయ్య,శ్రీనివాస్,దిలీప్, భక్తులు పాల్గొన్నారు.

# జనగాం జిల్లాకు జాతీయ గౌరవం

**ఎన్ఎస్పీసి ఏకోమిత్ర జాతీయ స్థాయి పరీక్షలో దేశంలో మొదటి స్థానం**



**తెలుగు గళం న్యూస్ జనగామ**

ఇటీవల నిర్వహించిన ఎన్ఎస్పీసి ఏకోమిత్ర జాతీయ స్థాయి పరీక్షలో జనగాం జిల్లా దేశవ్యాప్తంగా మొదటి స్థానం సాధించి తెలంగాణకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా జిల్లా విద్యా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.అలాగే,తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్),జఫర్గడ్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభను ప్రదర్శించారు.10వ తరగతి విద్యార్థినులు ఎ.హారిక మరియు టి.సహస్ర ఎన్ఎస్పీసి పరీక్షలో తెలంగాణ మెరిట్ జాబితాలో స్థానం సంపాదించడం ద్వారా తమ విద్యా సంస్థ,జిల్లా మరియు రాష్ట్రానికి గౌరవం తెచ్చిపెట్టారు.విద్యార్థినుల కృషి,ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం,తల్లిదండ్రుల సహకారం ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని విద్యా శాఖ అధికారులు అభినందించారు.

# కార్మికోద్యమ నేత చామకూరి రాములుకు సీపీఎం ఘన నివాళి



**తెలుగు గళం న్యూస్ జనగామ రూరల్,ఆగస్టు 31**

జనగామ జిల్లా రూరల్ మరిగడి గ్రామానికి చెందిన కార్మికోద్యమ నేత,సీపీఎం ముద్దుబిడ్డ చామకూరి రాములు హఠాన్మరణం చెందారు.ఆయనకు ఆదివారం సీపీఎం నాయకులు,పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు ఘనంగా నివాళు లర్పించారు.రాములు పలు దశాబ్దాలుగా రైస్ మిల్ హమాలీ,మిల్స్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా,అధ్యక్షుడిగా కార్మికుల సమస్యల పరిష్కారంలో,వేతనాల పెంపు సాధనలో,సిఐటియు జెండా పట్టి పలు పోరాటాలకు నాయకత్వం వహించారు.సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ..“అమరజీవి ఎనిరెడ్డి నరసింహారెడ్డి సూచనలతో ప్రారంభమైన యూనియన్కి చామకూరి రాములు బలమైన శక్తినిచ్చారు.ఆయన పుట్టినప్పటి నుండి సిపిఎం ఎర్రజెండా తప్ప మరొక జెండా పట్టని మహా యోధుడు.కార్మికుల సమస్యల పరిష్కారమే ఆయన జీవన లక్ష్యం” అన్నారు.సిపిఎం మండల కార్యదర్శి బోడ నరేంద్ర మాట్లాడుతూ..“మరిగడి గ్రామం అంటేనే కమ్యూనిస్టు ఉద్యమాలకు అడ్డా కోట. ఇక్కడ సర్పంచి,ఎంపీటీసీలను గెలిపించడంలో రాములు కీలక పాత్ర పోషించారు.కార్మిక సంఘాలు బలోపేతం కావాలని,కష్టజీవుల హక్కుల కోసం ఉద్యమాలు ఉధృతం కావాలని ఆయన ఆకాంక్షించేవారు”అన్నారు.రాముల అంతిమయాత్రలో ఆయన పెద్ద కుమార్తె రజిత కుండా పట్టుకుని ముందుండి తలకొరివి పెట్టింది.గ్రామం మొత్తం జోహార్ల నినాదాలతో మారుమోగింది.ప్రజలు,బంధువులు,కార్మికులు రాముల స్మృతులను గుర్తుచేసుకుంటూ బోరున విలపించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,వర్గ సభ్యులు,గ్రామ నాయకులు,కార్మిక సంఘాల ప్రతినిధులు,వందలాది మంది గ్రామస్థులు పాల్గొన్నారు.




# నిరసనలకు దిగివచ్చిన ఇండోనేషియా ప్రభుత్వం

ఆగ్నేయాసియా దేశాల్లో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన దేశం ఇండోనేషియా. గత అక్టోబర్‌లో అధికారం చేపట్టిన ప్రబోవో సబియాంటో ఆర్థికవ్యవస్థ కుదేలయిందని ప్రకటించారు. పేదల సంక్షేమానికి కోత పెడుతూ.. మరోవైపు 580మంది పార్లమెంట్ సభ్యుల గృహ అలవెన్సులను 50 లక్షల రూపియాలకు (రూ.35,000లకు) పెంచుతున్నట్లు ప్ర కటించారు. ఇప్పటికే ఎంపిలు తీసుకుంటున్న నెలవారీ జీతం కోటి రూపాయలకు ఇది అదనం. సామాన్య పౌరుడి సగటు ఆదాయం కన్నా ఎంపిల గృహ అలవెన్సు 20 రెట్లు ఎక్కువ.

ప్రభుత్వ ప్రకటనకు వ్యతిరేకంగా విద్యార్థులు, పౌర సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సోమవారం చేపట్టిన ఆందోళనలు గురువారం వరకు కొనసాగాయి. అయితే గురువారం నిరసన స్థలంలో పోలీసుల కాల్పుల్లో మోటార్ సైకిల్ రైడ్‌షేర్ డ్రైవర్ మరణించడంతో ఆందోళన హింసాత్మకంగా మారింది. నిరసనకారులు కొంతమంది రాజకీయ నేతల ఇళ్లు, ప్రభుత్వ సంస్థలకు నిప్పు పెట్టడంతో పాటు దోచుకున్నారు. నిరసనకారులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఐదుగురు మరణించిన సంగతి తెలిసిందే.

# ఘనంగా గణేష్ నిమజ్జనం

బుధవారం నాడు బీజింగ్‌లో భారీ సైనిక పెరేడ్ జరగబోతోంది. చైనాలో దేశీయ పరిజ్ఞానంతో తయారు చేసిన అత్యాధునిక ఆయుధాల ప్రదర్శనకు ఇది వేదిక కాబోతోంది. వీటిలో వందకు పైగా యుద్ధ విమానాలు, యుద్ధ ట్యాంకులు, క్షిపణులు ఉన్నాయి. ఎస్‌సీఓలోని పది సభ్య దేశాల నేతలతో పాటు మరో పాతిక దేశాల ప్రతినిధులు సదస్సుకు హాజరవుతారు. ఈ దేశాలలో కొన్ని త్వరలోనే ఎస్‌ఓసీ గ్రూపులో చేరబోతున్నాయి. చైనా, రష్యా, కజక్‌స్థాన్, కిర్గిస్థాన్, తజికిస్థాన్ దేశాలు ఎస్‌ఓసీని ఏర్పాటు చేయగా భారత్, ఇరాన్, పాకిస్తాన్, బెలారస్ దేశాలు ఆ తర్వాతి కాలంలో అందులో చేరాయి. ఆఫ్ఘనిస్తాన్, మంగోలియాలు పరిశీలక దేశాలుగా కొనసాగుతున్నాయి. ఆగేయాసియా, మధ్య ఆసియాకు చెందిన మరో 14 దేశాలు 'చర్చల భాగస్వాములు'గా వ్యవహరిస్తున్నాయి. ఈ సదస్సుకు హాజరవుతున్న ప్రముఖుల జాబితాలో ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా, ఇరాన్ అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, మసూద్ పెజెష్కియాన్ ఉన్నారు. చర్చల భాగస్వాములుగా కొనసాగుతున్న దేశాల నుంచి టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్, ఈజిప్ట్ ప్రధాని ముస్తాఫా మద్‌బౌలీ కూడా హాజరవుతున్నారు. ఎస్‌ఓసీలో సభ్యులు కాకపోయినా ఇండోనేషియా, లావోస్, మలేసియా, వియత్నాం దేశాలు కూడా ఇందులో పాల్గొంటున్నాయి. కాగా సైనిక పెరేడ్‌కు ముందే భారత్, ఈజిప్ట్, టర్నీ దేశాల నేతలు బీజింగ్ నుంచి స్వదేశాలకు బయలుదేరతారు. ఉత్తర కొరియా నేత కిమ్ జాంగ్ ఉన్ మాత్రం సైనిక విన్యాసాలను వీక్షిస్తారు. మయన్మార్ జుంటా అధినేత, దేశ తాత్కాలిక అధ్యక్షుడు మిన్ అంగ్ హ్లాయింగ్, క్యూబా అధ్యక్షుడు మిగుయిల్ దియాజ్–కానెల్‌తో పాటు డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, జింబాబ్వే నేతలు కూడా పెరేడ్‌కు హాజరవుతారు. వీరితో పాటు సెర్బియా అధ్యక్షుడు అలగ్జాండర్ వ్యూసిస్, స్లొవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో సైనిక విన్యాసాలను తిలకిస్తారు.

# మా భూమిని కాపాడండి అంటూ భూయజమానులు

పంజాబ్‌ను దశాబ్దకాలంగా ఎప్పుడు లేనంతగా వరదలు ముంచెత్తాయి. నదులు, కాలువలు గట్లు తెగకపోవడంతో పాటు వేల హెక్టార్ల వ్యవసాయ భూమి నీట మునిగింది. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. హిమాచల్ ప్రదేశ్‌బీ ఉత్తరాఖండ్, జమ్ములలో క్లౌడ్‌బరెస్ట్‌లు సంభవించాయి.

దక్షిణ భారతదేశంలో ఆగస్టులో 250.6 మి.మీ వర్షపాతం నమోదవగా, సాధారణం కంటే 31శాతం అధికం. ఇది 2001 తర్వాత మూడవ అత్యధిక వర్షపాతం, 1901 తర్వాత ఎనిమిదవ అత్యధిక వర్షపాతం అని ఐఎండి తెలిపింది. జూన్ 1 నుండి ఆగస్ట్ 31 మధ్య ఈ ప్రాంతంలో మొత్తంగా 607.7 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణ వర్షపాతం 556.2మి.మీ కన్నా 9.3 శాతం లోటుగా పేర్కొంది.ఆగస్టులో దేశవ్యాప్తంగా 268.1మి.మీ వర్షపాతం నమోదు కాగా, ఇది సాధారణం కన్నా సుమారు 5శాతం అధికమని ఐఎండి వెల్లడించింది. జూన్ నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల్లో 743.1మి.మీ వర్షపాతం నమోదు కాగా, సాదారణం కన్నా సుమారు 6శాతం అధికమని పేర్కొంది.

# 7,000కు పైగా పెండింగ్‌లో ఉన్న అవినీతి కేసులు : సివిసి

2024 డిసెంబర్ 31 నాటికి 7,072 కేసులు విచారణ కోసం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. వాటిలో 2,660 కేసులు 10 ఏళ్లకు పైగా పెండింగ్‌లో ఉండటం ఆందోళన కలిగించే విషయమని సివిసి పేర్కొంది. నివేదిక ప్రకారం.. సిబిఐ మరియు నిందితులు దాఖలు చేసిన 13,100 అప్పీళ్ళు/సవరణలు వివిధ హైకోర్టులు మరియు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని సివిసి తెలిపింది. వీటిలో 606 అప్పీళ్లు/ సవరణలు 20 సంవత్సరాలకు పైగా, 1,227 అప్పీళ్లు/ సవరణలు 15 ఏళ్లకు పైగా 20 ఏళ్లకంటే తక్కువ కాలం, 2,989 10 సంవత్సరాల కంటే తక్కువ కాలం, 4,059 ఐదేళ్ల కంటే ఎక్కువ 10 ఏళ్ల కంటే తక్కువ కాలం, 1,778 రెండేళ్ల కంటే ఎక్కువ ఐదేళ్ల కంటే తక్కువ కాలం మరియు 2,441 రెండేళ్ల కంటే తక్కువ కాలం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది.

"2024లో 644 కేసుల్లో తీర్పులు వెలువడ్డాయి. వీటిలో 392 మందికి శిక్ష పడింది. 154మంది విడుదలయ్యారు. 21మంది డిశ్చార్జ్ అయ్యారు. 77 మంది ఇతర కారణాల వలన తొలగించబడ్డారు. " అని సివిసి తెలిపింది. 2023లో నేరాలకు శిక్షలు పడిన రేటు 71.47శాతంగా ఉండగా, గత ఏడాది 69.14శాతానికి పడిపోయింది.2024 చివరి నాటికి, అవినీతితో సంబంధం లేని కేసులు సహా మొత్తం 11,384 కేసులు వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. 2024లో సిబిఐ 807 కేసులు నమోదు చేసిందని, వాటిలో 674 సాధారణ కేసులు మరియు 133 ప్రాథమిక విచారణలు ఉన్నాయని సివిసి నివేదిక తెలిపింది.

# 'బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతారు'



ఈ యాత్రలో పాల్గొన్న అఖిలేశ్ యాదవ్, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పచ్చి బూటకపు నిర్ణయంగా అభివర్ణించారు. 'బిజెపికి రోజులు ముగిశాయి. ప్రజలు ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారు. దీనికి బీహార్ ఎన్నిక కీలకం కానున్నాయి. దేశం మొత్తం దీనిని గమనిస్తోంది. ప్రజలను వాడుకుని నాశనం చేసే పార్టీ బిజెపి. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పనిచేయాలని ఆశించాం. కానీ అది ఇప్పుడు బిజెపి జుగాడ్ కమిషన్‌గా మారిపోయింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని 80 స్థానాల్లో బీజేపీ కేవలం 33 సీట్లు మాత్రమే గెలిచింది. అవధ్ (ఉత్తరప్రదేశ్ పాత పేరు) ప్రజలు ఇప్పటికే బీజేపీని గద్దె దించారు. ఇప్పుడు మగధ్ (బీహార్ పాత పేరు) ప్రజల వంతు వచ్చింది" అని అఖిలేశ్ యాదవ్ ఎద్దేవా చేశారు. కాగా, ఇక జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఇతర మిత్ర పక్షాల ప్రతినిధులు, టిఎంసి నుంచి మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్, లలితేశ్ త్రిపాఠి సెప్టెంబర్ 1న జరిగే యాత్ర చివరి రోజు కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# వెల్లి విరిసిన క్రీడోత్సవం

## జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు 2025







తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తొమ్మిది రోజులపాటు నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలురాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభ రితంగా కొనసాగాయి.

జాతీయ క్రీడా దినోత్సవం ఒక రోజుకే పరిమితం కాకుండాతొమ్మిది రోజులపాటు ఈ క్రీడా ఉత్సవాలు నిర్వహించాలన్న స్పోర్ట్స్ అథారిటీ ఆలోచనకు క్రీడా సమాజము నుండి అనుహ్య స్పందన లభించింది.

అన్ని వర్గాలను క్రీడల్లో భాగస్వామ్యం చేయాలన్న క్రీడా విధానం ఆలోచనను అమల్లోపెట్టే దిశగా ఈ తొమ్మిది రోజుల వేడుకలు కొనసాగాయి. పసివయసుల నుండి పండు ముదుసలి వరకు అన్ని వయసుల వారికి క్రీడా కార్యక్రమాలు అందుబాటులో తీసుకురావాలని స్పోర్ట్స్ అథారిటీ చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి.

ఆగస్టు 23, 24 వ తేదీలలో క్రీడా కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో భాగంగా అన్ని స్టేడియాల ప్రాంగణాల్లో పరిశుభ్రతార్యక్రమాలు చేపట్టడం జరిగింది గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఆరు నెలల పసిపాపల నుండి పది సంవత్సరాల పిల్లల వరకు నిర్వహించిన క్రీడా పోటీలు పలువురి ప్రశంసలు అందుకుంది.అదేవిధంగా ఆగస్టు 23 నాడు సెలబ్రేషన్స్ మేకర్స్ వారి సమన్వయంతో హైదరాబాద్ హైటెక్స్ వద్ద ఏర్పాటు చేసిన క్రీడా ప్రదర్శన మరియు వేద కాక క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఆగస్టు 24వ తేదీ ఆదివారం నాడు హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ వారి సహకారంతో నిర్వహించిన మారథాన్ రన్ విజయవంతమైంది అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యంతో ఆగస్టు 25వ తేదీ నాడు ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు లో క్రీడాకారులు కోచులు స్పోర్ట్స్ అథారిటీ లోని వివిధ విభాగాల సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అథారిటీ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలోమెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం పట్ల ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న వారే కాకుండా యావత్ క్రీడా సమాజం నుండి హర్షం వ్యక్తం అవుతుంది.ఆగస్టు 26వ తేదీ నాడు నగరంలోని అన్ని స్టేడియాల్లో సీనియర్ సిటిజన్స్ కు మరియు క్రీడాకారులకు మహిళలకు, పారా క్రీడాకారులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది.ఆగస్టు 27వ తేదీ నాడు నగరంలోని అన్ని స్టేడియాల్లో వినాయక వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మంటపాల వద్ద వివిధ క్రీడా కార్యక్రమాలు నిర్వహించి మన సాంస్కృతి సాంప్రదాయ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు క్రీడా కార్యక్రమాలను జోడించడం జరిగింది

ఆగస్టు 28వ తేదీ నాడు ఫిజికల్ లిటరసీ డే లెట్స్ మూవ్ అనే నినాదంతో ఉద్యోగులకు ఆట పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిజిఓ టీఎన్జీవో సచివాలయ ఉద్యోగులు మరియు నాలుగో తరగతి సిబ్బందితోపాటు వివిధ శాఖల ఉద్యోగులు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ క్రీడా అంశాలు ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి రంగవల్లుల కార్యక్రమంలో వివిధ క్రీడా నినాదాలతో వేసిన ముగ్గులు పలువురిని ఆకర్షించాయి.ఆగస్టు 29వ తేదీ స్వర్గీయ ధ్యాన్చంద్ గారి జయంతి సందర్భంగా నగరంలో అన్ని స్టేడియాల్లో ధ్యాన్చంద్ గారి విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

అదేవిధంగా గచ్చిబౌలి హాకీ స్టేడియంలో స్వర్గీయ ధ్యాన్చంద్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమే కాకుండా వివిధ క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.

ఇటీవల క్రీడా ప్రతిభ ప్రదర్శించి తెలంగాణకు ఖ్యాతి తీసుకువచ్చిన 41 మంది క్రీడాకారులకు ఒక కోటి 29 లక్షల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని ఇవ్వడమే కాకుండా వారిని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.

క్రీడాకారులను తీర్చిదిద్దుతూ దిద్దుతున్న కోచులకు ఆపన్న హస్తం అందించాలని లక్ష్యంతో గురువందనం పేరిట ఒక భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ లో పనిచేస్తున్న కోచులను, అధికారులను సిబ్బందిని పలువురిని సత్కరించుకోవడం జరిగింది.క్రీడా కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నాను కోచులను సిబ్బందిని సన్మానించుకోవాలన్న ఒక నూతన ఒరవడికి ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టిందిమన గ్రామీణ ప్రాంతాల్లో మన పిల్లలు మర్చిపోతున్న విస్మృత క్రీడలను ప్రోత్సహించి గ్రామీణ స్థాయి నుంచే క్రీడా రంగాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఆగస్టు 30వ తేదీ నాడు వివిధ సంప్రదాయ క్రీడ పోటీలు నిర్వహించడం జరిగింది.ఆగస్టు 31వ తేదీ నాడు నిర్వహించిన ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిల్ అనే కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ వర్మ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.తొమ్మిది రోజులపాటు తెలంగాణ స్పోర్ట్స్ పార్టీ నిర్వహించిన వివిధ వినూత్న కార్యక్రమాలు తెలంగాణ క్రీడ సమాజానికి చేరువయ్యి క్రీడాకారుల్లో ఒక నూతన ఉత్సాహాన్ని తీసుకురావడమే కాకుండా వివిధ క్రీడా కార్యక్రమాల రూపకల్పనకు ఒక చోదక శక్తి లాగా ఈ తొమ్మిది రోజుల కార్యక్రమాలు ఒక మంచి క్రీడా వాతావరణానికి దోహదం చేశాయి.



# ఎలక్ట్రిక్ షార్ట్ తోటి మరణించిన భారత్ కి 50లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలి.



**తెలుగు గళం న్యూస్** రవీందర్ నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ సాయంత్రం 3 గంటలకు రవీందర్ నాయక్ నగర్ కాలనీలో బంజారా హోటల్ వద్ద వినాయక చవితి బ్యానర్ ని చూడ్డానికి వెళ్లిన కేతావత్ భారత్ వారి కమిటీ ద్వారా బ్యానర్ ని సరి చేద్దామని ఇంటిపై ఎక్కువగా హై టెన్షన్ వైరు చూడకుండా ఇనుప రాడు తీయడానికి ప్రయత్నం చేయగా హై టెన్షన్ వైర్ ఆ బిల్డింగ్ పైనుంచి వెళ్తుంది అది గమనించకుండా వెంటనే ఇనపరాడు లాగడంతో భరత్ అక్కడికక్కడే కరెంట్ షాక్ తో మృతి చెందారు తెలిసినా వెంటనే హుటాహుటిన కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అప్పటికే మరణించారు. ఎలక్ట్రిషన్ హై టెన్షన్ వైరు బిల్డింగ్ పై నుండి వేర్ వెళ్లడం వల్ల మరణించినట్లుగా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వీటితోపాటు జంగంమేట్ లో డబుల్ బెడ్ బెడ్ రూమ్, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రవీంద్ర నాయక్ నగర్ కాలనీ నాయకులు మరియు కాలనీ ప్రెసిడెంట్ ఏ.కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవీంద్రనాథ్ నగర్ కాలనీ నాయకులు రాంసింగ్ నాయక్ గిరిధర్ గణేష్ రాథోడ్ శంకర్ నాయక్ దేవ్ సింగ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

SAI BALAJI DIGITALS PVT LTD

# శ్రామిక గణేష్ మండల్ 27 వ వార్షికోత్సవం.

**గణేష్ మండపం వద్ద అన్న దాన కార్యక్రమం**

**పాల్గొన్న ప్రముఖ పౌల్ట్రీ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకటరావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్.**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ 18 వ వార్డులోని భాగ్యనగర్ కాలనీ లో నెలకొల్పిన శ్రామిక గణేష్ మండల్ వద్ద ప్రత్యేక పూజలు చేసి ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకటరావు, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, ఫరూక్ నగర్ మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ లు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షాద్ నగర్ పట్టణంలోనివసించే వివిధ ప్రవైట్ పరిశ్రమల కార్మికులు అందరూ కలసి గత 27 సంవత్సరాలుగా శ్రామిక గణేష్ మండల్ పేరుతో వినాయక ఉత్సవాలు నిర్వహించటం చాలా గొప్ప విషయం అన్నారు. ఇది కార్మికుల ఐక్యతకు నాంది అని అన్నారు.. కార్మిక కుటుంబాలు ఐక్యతతో స్నేహ భావంతో కలిసి మెలసి ఉండటం మంచి పరిణామం అని, వీరికి ఎల్లపుడూ ఆ గణపతి అండదండలు కుగుతాయని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వన్నాడ వెంకటేష్ గౌడ్ , బీసీ నేత చంద్రశేహరప్ప, చందు, శ్రామిక గణేష్ మండల్ సబ్యులు లక్ష్మణ్ రావు, వేణుగోపాల నాయుడు, ఆనందరావు, దేములు, ఈశ్వర్ రావు , రామ్మోహనరావు, అచ్యుత్ రావు, కరుణాకర్, అప్పన్న, ముత్తు, భోగేశ్వర్ రావు, రామకృష్ణ, వాసుదేవు, అప్పల నాయుడు, గౌరీ నాయుడు, జోగినాయుడు, పోలినాయుడు, అప్పారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

